30న ధర్నాను విజయవంతం చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీ మూర్తి, జిల్లా అధ్యక్షులు విజయరామరాజు

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు, ఏరియర్స్ విడుదల చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 30న విజయవాడలో ధర్నా నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిఎఫ్ లోన్లు, ఫైనల్ సెటిల్మెంట్లు, సిపిఎస్ ఏరియర్లు, మిగిలిన అన్ని బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి విజయవాడలో జరగనున్న ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రైతు, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధనే

రామంకు నిజమైన నివాళి

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

'వ్యవసాయ సంక్షోభం-పరిష్కార మార్గాలు' సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం, భూమి కోసం రాబోయే కాలంలో పెద్దఎత్తున పోరాటాలు చేయాలని, అదే రైతాంగ పోరాట యోధుడు ఉద్దరాజు రామంకు నిజమైన నివాళి అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం స్థానిక ఎంబి సోషల్ క్లబ్‌లో ఉద్దరాజు రామం 28వ వర్ధంతి సందర్భంగా 'వ్యవసాయ సంక్షోభం-పరిష్కార మార్గాలు' అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం, ఉద్దరాజు రామం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఉద్దరాజు రామం ట్రస్ట్ వైస్ ఛైర్మన్ ఎ.రవి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సాబ్జీ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ పేదల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేదని విమర్శించారు. కార్పొరేట్లకు, సంపన్నులకు ప్రధాని మోడీ రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నారన్నారు. వ్యవసాయరంగ సంక్షోభానికి పరిష్కారం వెతకాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చాలని చూస్తున్నాయన్నారు. ఇప్పటికే లక్షల ఎకరాల భూములను పేదల నుండి లాక్కొని కార్పొరేట్లకు కట్టబెట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. గుజరాత్ మోడల్ అంటూ దేశాన్ని ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదంతో నింపేలా మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. కుల, మత, ప్రాంతీయ బేధాలను సృష్టిస్తూ అన్ని రంగాలను సంక్షోభంలో నెడుతున్నారని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే రైతు, వ్యవసాయ కార్మికుల వెన్ను విరిచేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం బాధాకరమన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగ సంక్షోభం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంతోనే సమసిపోతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు భూమిపై హక్కు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. వ్యవసాయ కూలీల స్థితిగతులు రోజురోజుకీ దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలపై ఆర్థిక భారాలు మోపేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. దీనివల్ల దళితులు, పేదలు వెనుకబడిన తరగతులు, గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఉపాధి, నిరుద్యోగం సమస్యలను పరిష్కరించాలని, విద్య, వైద్యాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు వ్యవసాయాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్దఎత్తున ఐక్య పోరాటాలను నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ దేశంలో అధిక శాతం జిఎస్‌టి మధ్యతరగతి ప్రజలే చెల్లిస్తున్నారన్నారు. నిజమైన పన్ను చెల్లింపుదారులైన మధ్యతరగతి ప్రజలపై నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారాలు మోపుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో పంటలకు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే వ్యవసాయ రంగం మెరుగుపడుతుందన్నారు. వ్యవసాయ కూలీలకు సరైన కూలి రేట్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనబరుస్తున్నాయని విమర్శించారు. దేశ సంపద సృష్టికర్తలైన వ్యవసాయ కూలీల రక్తం పీలుస్తూ కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ అనుసరిస్తుందని విమర్శించారు. సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకష్ణ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తెల్లం రామకష్ణ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం, నేతలు వై.నాగేంద్రరావు, తామా ముత్యాలమ్మ, తుమ్మల సత్యనారాయణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు

అంబేద్కర్ అందరివాడు

గునుపూడిలో కాంస్య విగ్రహం ఆవిష్కరించిన శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అందరి వాడని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. సోమవారం పట్టణంలోని గునుపూడిలో సుమారు రూ.12 లక్షల విలువైన వెయ్యి కేజీల అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహన్ని శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాసు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు నడవాలన్నారు. భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. నా పుట్టిన రోజున విగ్రహాన్ని ఆవిష్కరించుకోడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. కొయ్యే మోషేను రాజు వార్డు స్థాయి నుంచి శాసనమండలి ఛైర్మన్ వరకూ ఎదిగిన గొప్ప ప్రజా నాయకుడు అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని భీమవరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తొలుత మోషేన్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా మంత్రులు, శాసనసభ్యులు, ప్రజలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంబిసి ఛైర్మన్ పెంద్ర.వీరన్న, డిసిఎం ఎస్ ఛైర్మన్ వేంద్ర.వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలి

ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకురూరల్

మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

తేమ శాతంతో సంబంధం లేకుండా తక్షణం కళ్లాల్లో ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర చెల్లించాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తేతలి గ్రామ రైతులతో ధాన్యం గురించి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను తక్షణం కొనుగోలు చేయాలని ఇటీవల ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. దీన్ని ప్రభుత్వం చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో రైతులు కోసిన పంటను రోడ్లపై, కళ్లాల్లో ఎండ పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గోనె సంచులు లేకపోవడం సమస్యగా మారిందన్నారు. ప్రభుత్వం అధికారిక సమావేశాల్లో చెప్పినట్లుగా కిందస్థాయిలో లేదన్నారు. ఒక గ్రామంలో పంట పండితే పరిసర ప్రాంతంలో రైసు మిల్లుకు కాకుండా వేరే రైసు మిల్లు ధాన్యాన్ని తరలించాలంటే రవాణా సమస్యలు ఉత్పన్నమౌతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలించి సమస్యను పరిష్కరించాలని డిమండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరాబు మాట్లాడుతూ వారం రోజుల నుంచి కోతలు ప్రారంభమయ్యాయని, వరుసగా వర్షాలు, తుపాన్ల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. తేమ శాతం నిబంధనలు సడలించి, రైతుల వద్ద ఉన్న మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఆర్‌బికెల్లో తేమ శాతం 17 ఉంటేనే తీసుకుంటామంటున్నారని, లేకపోతే తీసుకోవడం లేదని తెలిపారు. ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, సిఐటియు నాయకులు పి.దక్షిణామూర్తి, గుబ్బల గోపి పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

ప్రజాశక్తి - భీమవరం

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమయ్యే కార్యక్రమన్ని సోమవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని బటన్ నొక్కి ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి మురళి పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని రైతులకు ఈ ఖరీఫ్‌లో వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన 5,331 మంది రైతులకు రూ.4.9 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, రబీ 2020-21, ఖరీఫ్ 2021 సున్నా వడ్డీ రాయితీని 64,647 మంది రైతులకు రూ.12.18 కోట్ల నమూనా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ.దుర్గేష్, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి పి.వీరభద్రరావు, జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.రవికుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్‌వివి.రమణ, సివిల్ సప్లై డి.ఎం టి.శివరాం ప్రసాద్, డీఎస్‌ఓ ఎన్.సరోజ పాల్గొన్నారు.

రైతులకు మాన్యువల్ చెక్కులను అందిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్, కలెక్టర్

రోడ్డు మార్జిన్లో వాహనాలు నిలుపుదల చేస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

రోడ్డుకు ఇరువైపులా రవాణాకు అనుకూలంగా ఏర్పాటు చేసిన మార్జిన్లో ఏ విధమైన వాహనాలు తెలుపుదల చేస్తే సంబంధిత షాపుల యాజమానులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. భీమవరం పురపాలక సంఘం పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం స్వయంగా కలెక్టర్ తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలను చేశారు. మోక్షధామం, అభిరుచి కెనాల్ రోడ్స్, హన్సి కళ్యాణ మండపం రోడ్, డిఎన్‌ఆర్ సుబ్బరాజు రోడ్డు కం డ్రెయిన్, ఫ్లైఓవర్ పక్కన కామాక్షి గుడి రోడ్, ఇండస్ట్రియల్ ఏరియా రోడ్, కలెక్టరేట్ రోడ్‌లో జరుగుతున్న సివిల్ వర్క్స్, పట్టణ సుందరీకరణ పనులను ఆమె పరిశీలించారు. కామాక్షి రోడ్‌లోని ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అలాగే నగరంలో వివిధ ప్రదేశాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామ కృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ పి.త్రినాథరావు, డిప్యూటీ ఇఇలు టి.నారాయణరావు, కె.రాజరావు, టిపిఒ సీతారామయ్య, ఎఇలు, సచివాలయ, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

కాలుష్య కారక ఫ్యాక్టరీని వేరే ప్రాంతానికి తరలించాలి

ప్రజాశక్తి - నరసాపురం

కాలుష్యం వెదజల్లుతున్న మొగల్తూరు వర్మ ఫ్యాక్టరీని వేరే ప్రాంతానికి తరలించాలని మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల జేశారు. మొగల్తూరు వర్మ రొయ్యల ఫ్యాక్టరీ నుంచి వ్యర్థాలు గొంతేరు కాలువలోకి వదలడం వల్ల మత్స్య సంపద నాశనమైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేపల వేటపై ఆధారపడి జీవనం సాగించే కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. గతంలో వలకట్లలో దొరికే మత్స్య సంపద ఈ కాలుష్యంతో పూర్తిగా అడుగంటిపోయింని పేర్కొన్నారు. గతంలో వలకట్లలో రోజుకు రూ.10 వేల మత్స్య సంపద దొరికేదని, ఇప్పుడు రూ.200 కూడా రావడం లేదని తెలిపారు. ఈ కాలుష్యం వల్ల రైతాంగం నష్టపోతున్నారని, కాలువ నీటిపై ఆధారపడే ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ నుంచి విడుదలవుతున్న వ్యర్థ జలాలను ట్రీట్మెంట్ ప్లాంట్లో శుద్ధి చేయాలని డిమాండ్ చేశారు.



వినతులు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు

దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు

ప్రజాశక్తి - భీమవరం

స్పందన దరఖాస్తులు త్వరతగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాని ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు, డిఎస్‌పి డి.శ్రీకాంత్, డిపిఒ నాగలత, డిఎల్‌డిఒ అప్పారావుతో కలిసి స్పందనకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి మనపై నమ్మకంతో ఇక్కడకు వస్తారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారాలు వేగవంతమైన పరిష్కారం చూపాలన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 231 దరఖాస్తులను స్వీకరించారు.

అగ్రిగోల్డ్ బాధితుల ధర్మాగ్రహ నిరాహార దీక్ష

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అగ్రిగోల్డ్ యాజమాన్యం ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని డిసెంబర్ ఆఖరుకు బాధితులకు డిపాజిట్లు వడ్డీతో సహా చెల్లించాలని, మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అగ్రిగోల్డ్ బాధితులు సోమవారం భీమవరంలో చేపట్టిన ధర్మాగ్రహ నిరాహారదీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎనిమిదిన్నర సంవత్సరాలుగా అగ్రి బాధితులు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పాలకులు పట్టించుకోకపోవడం దారుణమనానరు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. బాధితులను మోసం చేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని శిక్షించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వై.నాగలక్ష్మి, భీమవరం శాఖ కార్యదర్శి కె.గోపాలకృష్ణ, హైమావతి పాల్గొన్నారు. మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యులు సికిలే పుష్పకుమారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, నాయకులు ఆకల రాము బాధితులకు సంఘీభావం తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే ఒపిఎస్ సాధ్యం

యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - కాళ్ల

ఉద్యోగ, ఉపాధ్యాయులు ఐక్య పోరాటాలతో ఒపిఎస్‌ను సాధించుకోవాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభిరామయ్య అన్నారు. మాలవానితిప్ప హైస్కూల్ వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామయ్య మాట్లాడుతూ సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదని ఒపిఎస్ మాత్రమేనని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సంతకాల సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణంరాజు, కార్యదర్శి బి.కిషోర్, పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డి రాంబాబు, పద్మావతి, ఫణికుమార్, బాలాజీ, అప్పలరాజు, నాగన్న పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఏజెంట్లు

సమస్యలు పరిష్కరించాలని ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాశక్తి - పాలకొల్లు

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్లు సోమవారం గంటపాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.కోటేశ్వరరావు, పాలకొల్లు అధ్యక్షులు కె.ఏలియా, సంఘం నేత గ్రంధి శ్రీనివాస్ మాట్లాడారు. బీమా సుగం బిల్లు ఉపసంహరించాలని, సంస్థ డైరెక్ట్ మార్కెటింగ్ చేయడం తగదని, ఏజెంట్ల కమీషన్ పాత పద్ధతి ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని డిసెంబర్ 9న హైదరాబాద్‌లో ధర్నా చేయనున్నట్లు తెలిపారు.

పెనుమంట్రలో ర్యాలీ, మానవహారం చేస్తున్న ఐద్వా నేతలు, విద్యార్థినులు

9, 10 తేదీల్లో ఐద్వా వజ్రోత్సవ సభలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుగొండ : మాట్లాడుతున్న పొగాకు పూర్ణ

వచ్చే నెల 9, 10వ తేదీల్లో జరిగే ఐద్వా వజ్రోత్సవ సభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మజ పిలుపునిచ్చారు. సోమవారం పొలమూరు రహదారిపై హైస్కూల్ విద్యార్థినులతో హింస వ్యతిరేక ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ దేశంలో 2020లో 3 లక్షల 71 వేల 503 కేసులు నమోదు కాగా, 2012లో 4 లక్షల 28 వేల 278 కేసులు నమోదయ్యాయన్నారు. రోజుకు సగటున, సగటున 86 అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. సగటున గంటకు 49 నేరాలు మహిళలపై జరుగుతున్నాయన్నారు. ప్రతి 48 నిమిషాలకూ ఒక దళిత మహిళ అత్యాచారానికి గురవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె.జయశ్రీ, కె.ధనలక్ష్మి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు డి.శకుంతల, జి.సుబ్బలక్ష్మి, ఎంపిటిసి నాగదుర్గ పాల్గొన్నారు.

పెనుగొండ : ఐద్వా ఆధ్వర్యంలో ఎస్‌వికెపి కాలేజీలో కెఎస్.రాజు డిగ్రీ కాలేజీ విద్యార్థులకు హింస లేని సమాజాన్ని నిర్మిద్దాం - స్త్రీ పురుషుల సమానత్వాన్ని సాధిద్దాం అనే అంశంపై సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, టీవీ సీరియల్స్‌కు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ గరికపాటి గానీ, రాందేవ్ బాబా గానీ ఆడవాళ్లను చులకనగా మాట్లాడుతున్నారన్నారు. మహిళలను దుస్తుల పేరుతో అవహేళన చేస్తున్నారని విమర్శించారు. వారు మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారికి పెద్దపీట వేస్తున్న పద్మశ్రీ అవార్డులు వెనక్కి తీసుకోవాలన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ ఎస్.అప్పారావు, కళ్యాణి, పెనుగొండ ప్రెసిడెంట్ సోనీ పాల్గొని మాట్లాడారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉత్తమ విద్యాబోధన అందిస్తున్నారని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం వెలగలేరు ఎంపిపి స్కూల్ ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం స్కూల్లో వంట గదిని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులంతా చక్కగా చదువుకోవాలన్నారు. ఎంతోమంది ఈ స్కూల్లో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి, జెడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచి కొవ్వూరి మధువాణి పాల్గొన్నారు.

ఇంటింటికీ రక్షిత నీరు

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందించేందుకు జల జీవన్ మిషన్ ద్వారా గ్రామానికి రెండు విడతలుగా రూ.1.02 కోట్ల నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు తెలిపారు. పెదఅమిరం పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. గ్రామం నుంచి అధికారులు పంపిన ప్రతిపాదనల మేరకు గతంలో రూ.57 లక్షలు, ప్రస్తుతం రూ.45 లక్షలు జలజీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరయ్యాయన్నారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు ఆధ్వర్యంలో పెదఆమిరం గ్రామాభివృద్ధి పనులు చేపడతామన్నారు. గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి తాగురు అందిస్తామని తెలిపారు. అలాగే పంచాయతీ నిధులు రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ పనులు చేపడుతున్నామన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎపి స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి విజయ లక్ష్మి తెలిపారు. జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని వాకర్స్ క్లబ్ గ్రౌండ్‌లో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్పోర్ట్స్ కోటా ద్వారా మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు డిసెంబర్ 21వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పిఇటి చింతకాయల సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కోడె శ్రీను, వైసిపి నాయకులు కోడె భాస్కరరావు, పాలకోడేటి సురేష్ పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి- తణుకు

తణుకు నియోజకవర్గ స్థాయి జగనన్న క్రీడా సంబరాలు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్.శ్రీనివాస్‌రావు, ఎంపిడిఒ సూర్యనారాయణ మూర్తి తెలిపారు. కబడ్డీ, వాలీబాల్ క్రికెట్ పోటీలు జరుగుతాయని అ తెలిపారు. ఆసక్తి కలిగిన 17 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులు అందరూ పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటో తీసుకురావాలని సూచించారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - తణుకు

వచ్చేనెల రెండో తేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గం రానున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అమలాపురం మాజీ శాసనసభ్యులు బత్తుల ఆనందరావు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, బసవ రామకృష్ణ, డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, నల్ల భాస్కరరావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - పాలకోడేరు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో శృంగవృక్షం, పెన్నాడ గ్రామాలకు రూ.38 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. పెన్నాడలో రూ.18 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణరాజు, ఉప ఎంపిపిలు నరేష్, ఆదాడ లక్ష్మీతులసి, సర్పంచులు చిల్లా అనూష సత్యనారాయణ, జంగం సూరిబాబు, ఉప సర్పంచి కలిదిండి ఆనందరాజు, నాయకులు కలిదిండి కృష్ణంరాజు, గోపాలకృష్ణంరాజు, బొల్లా శ్రీనివాస్, చెల్లబోయిన పాపారావు పాల్గొన్నారు.

వ్యాయామంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వ్యాయామంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రెండో పట్టణం డిఎన్ఆర్ కాలేజీ రోడ్డులోని సంజన అపార్ట్‌మెంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నాగ్స్ ఫిట్‌నెస్ జిమ్‌ను ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే రోజులో కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిమ్ అధినేత నాగబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి సర్రాజు, బిజెపి నాయకులు పాక సత్యనారాయణ, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కమన నాగేశ్వరరావు, సంజన డెవలపర్స్ అధినేత జాని, తోట భోగయ్య, గొట్టుముక్కల పద్మరాజు, చిగురుపాటి సందీప్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల కేంద్ర బృందం సోమవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, గైనకాలజీ విభాగం పని తీరు, రోగులకు ప్రభుత్వం అందించే సేవలు నిబంధనల మేరకు అందుతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. కర్నూలు, తమిళనాడులకు చెందిన డాక్టర్ ఎం.ఎంగియాస్ వసంత్, డాక్టర్ మురహరి హేమీల్టన్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. మూడురోజులపాటు ఈ బృందం ఆసుపత్రి నాణ్యత ప్రమాణాల ధ్రువీకరణ నిర్ధారిస్తారని ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరాస్వామి తెలిపారు.

శివదేవుని చిక్కాలలో ఫ్యామిలీ ఫిజిషియన్

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని శివదేవుని చిక్కాల గ్రామంలో సోమవారం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో లంకలకోడేరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.నవ్యజీవన్ ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ట్రైల్ రన్ నిర్వహించారు. దీనిలో భాగంగా రోగులకు రక్తపోటు, మధుమేహం, కంటిచూపు, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. సర్పంచి దిద్దుకుని వజ్రం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పి పి.సునిత, కె.సుశీల, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ ఆర్ఎస్.ఆనంద్‌కుమార్ సూచించారు. సోమవారం మొగల్తూరులోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయం నేతృత్వంలో నాడు నేడు రెండో విడతలో మంజూరైన పనులపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలను పాటించాలన్నారు. ఇన్‌ఛార్జి ఎంఇఒ పుష్పరాజు, పంచాయతీరాజ్ ఎఇ అశోక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడవాలి

వర్ధంతి కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు

నరసాపురం టౌన్ : జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంఎల్ఎ, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూలే ఆశయాలను పుణికి పుచ్చుకుని, ఆయన బాటలోనే పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్‌పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

తణుకు : జ్యోతిరావు పూలే వర్ధంతిని పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్పర్సన్ వావిలాల సరళాదేవి, వెంకట రమేష్ దంపతుల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మొగల్తూరు: సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచి పడవల మేరీ సత్యనారాయణ అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని మొగల్తూరులోని పంచాయతీ పాలకవర్గ సభ్యులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం కార్యాలయ సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచి బొణం నరసింహారావు, సభ్యులు కొండ ఆదామ్, కర్రి సూర్యనారాయణ, పెంకె చంటి పాల్గొన్నారు.

పెనుమంట్ర : వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని జాతీయ బిసి మహాసభ జిల్లా కన్వీనర్ అల్లాడ సూర్యభాస్కరరావు అన్నారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా మార్టేరు సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్య భాస్కరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాబీ, మండల కన్వీనర్ బొక్కా వెంకటరమణ, యువజన మండల అధ్యక్షుడు రాజేష్, కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆచంట : దళిత, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆచంట మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ సుంకర ఇందిరా సీతారామ్ కొనియాడారు. కొడమంచిలి కో ఆపరేటివ్ బ్యాంకు వద్ద పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, రైతు సంఘ అధ్యక్షులు మన్నె సుబ్బారావు, వైసిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు కొండేటి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

పోడూరు : అభ్యుదయ వాది జ్యోతిరావు పూలే అని ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. రావిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2 వద్ద ప్రధానోపాధ్యాయిని బాలం దుర్గాభవాని అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నల్లి సుచిత్ర, బద్దా రజనీ కుమారి, విద్యార్థులు పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

కాళ్ల : గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే అని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల జెడ్‌పిహెచ్ హైస్కూల్లో పూలే వర్ధంతిని నిర్వహించారు. పివిఎల్ నరసింహరాజు జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఛైర్మన్ గంటా బాలు, మాజీ సర్పంచి గనిశెట్టి పుండరీ కాక్షుడు, వైసిపి మండల అధ్యక్షులు గణేశ్న రాంబాబు, దేవస్థాన ఛైర్మన్ గనిశెట్టి షణ్ముఖ పాల్గొన్నారు.

వీరవాసరం : అంటరానితనం, కుల నిర్మూలన వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జోతిరావు పూలే అని సర్పంచి చికిలే మంగతాయారు అన్నారు. పూలే వర్ధంతి వైసిపి వీరవాసరం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరవాసరం గ్రామాధ్యక్షుడు నూకల కనకారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతల జ్ఞానసుందరాజు, పాలా నాగరాజు, నూకల అప్పాజీ, మాద్దాల సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

పాలకొల్లు : సామాజిక చైతన్యమూర్తి జ్యోతిరావు పూలే అని అంబేద్కర్ సాహితీ వేదిక అధ్యక్షులు కోలాటి పెద్దిరాజు తెలిపారు. పూలే వర్ధంతిని ఎస్‌వికెఆర్‌జి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం భవాని ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ జీవితచరిత్ర చిన్న పుస్తకాలను బహూకరించారు. అలాగే పట్టణంలోని ఛాంబర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలే వర్ధంతి జరిగింది.

పాలకొల్లు రూరల్: చింతపర్రులో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో గుణ్ణం నాగబాబు, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, ఏడుకొండలు, జెడ్‌పిటిసి గోవిందరాజులు నాయుడు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: అంటరానితనం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక చీఫ్‌విప్ కార్యాలయంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి ఎంఎల్ఎ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బర్రె వెంకట్ రమణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కల్లు దుకాణాన్ని తొలగిస్తే ఊరుకోం

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట వేమవరం శివారు దేవ కాలువ పక్కనున్న కల్లు దుకాణాన్ని తొలగించాలని చూస్తే సహించేది లేదని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బొంతు శ్రీను అన్నారు. 40 సంవత్సరాలుగా కల్లుపాక వేసుకుని ఐదుగురు ఆడపిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్న బొంతు పెద్దిరాజు, మారెమ్మకు న్యాయం చేయాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయలలితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పెద్దిరాజు, మారెమ్మ మాట్లాడుతూ తమ కల్లు కాంఫౌండ్ వెనక ఉన్న ఆక్వా చెరువుల యజమాని కట్టా సత్యవతికి ఎటువంటి ఇబ్బంది లేకపోయినా తమ కుటుంబంపై వ్యక్తిగత కక్షతో స్పందనలో ఫిర్యాదు చేశారని వాపోయారు. కల్లు దుకాణం పైనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నేతలు మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, బాబూరావు, సత్యనారాయణ, నేతల సంజీవరావు, నాగేశ్వరరావు, దొంగ బ్రహ్మయ్య, గుత్తుల వెంకటేశ్వరరావు, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, అంజిబాబు పాల్గొన్నారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయలలితకు వినతిపత్రం అందజేస్తున్న కల్లుగీత కార్మికులు

ఏడో వార్డులో సమస్యలు పరిష్కరించాలి

స్పందనలో సిపిఎం నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి - భీమవరం

పట్టణంలోని ఏడో వార్డు పిపి రోడ్డు నుంచి మారుతీనగర్ తూర్పువైపు రోడ్డు వరకూ డ్రెయినేజీ నిర్మించాలని, రజకులపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సోమవారం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎం.వైకుంఠరావు, బొక్కా సత్యనారాయణ మాట్లాడుతూ డ్రెయిన్ పిపి రోడ్ నుంచి మారుతీ నగర్ వరకూ నిర్మించాలని అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలిచ్చి, ధర్నాలు చేసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వర్షం, వాడకపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైకి చేరి దుర్వాసన వెదజల్లుతుందని తెలిపారు. దానివల్ల దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్‌కు వివరించామని తెలిపారు. ఆయన అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశాలిచ్చిన పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రెయినేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. రజకుల పేటలో విశ్రాంతి గది కోసం శంకుస్థాపన చేసి నిధులు మంజూరైనప్పటికీ ఇంతవరకు నిర్మాణం పూర్తి కాకపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే డ్రెయినేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, గాదిరాజు సూర్యనారాయణ రాజు, జామి రమేష్, జోసఫ్ నతానియేల్, కొట్టాడ రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నేతలు

ఇసుక బల్క్ పాయింట్లు సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

గృహ నిర్మాణాల లే అవుట్లలో ఇసుక బల్క్ పాయింట్లను సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ప్రశాంతి హౌసింగ్, భూ సర్వే, జిజిఎంపి వర్క్స్, టిడ్కో తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, అన్ని పెద్ద లే అవుట్లలో ఇసుక బల్క్ పాయింట్స్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో చేపట్టాల్సిన పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి, నరసాపురం సబ్ కలెక్టర్, భీమవరం ఆర్‌డిఒ దాసిరాజు, డిఇఒ ఆర్‌వి.రమణ, జిల్లా సర్వే అధికారి జాషువా, హౌసింగ్ పీడీ రామరాజు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో గొరగనమూడి అభివృద్ధి

ప్రజాశక్తి - పాలకోడేరు

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేలా రూ.20 లక్షలతో గొరగనముడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. గొరగనమూడిలో సోమవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు, ఉప ఎంపిపిలు నరేష్, ఆదాడ లక్ష్మీతులసి, సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు, నాయకులు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని చింతపర్రులో సోమవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గున్నం నాగబాబు, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి ఏడుకొండలు, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు నాయుడు, మండల కన్వీనర్ మైకేల్‌రాజు, వైస్ ఎంపిపి సునీల్, గ్రామ సర్పంచి గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు.

పెనుగొండ : మండలంలోని ములపర్రు పంచాయతీలో సోమవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పురాతన సంస్కృతి సంప్రదాయాలు నేటితరం విస్మరించటం వల్ల మహిళలపై దాడులు పెరుగుతున్నాయని తిరుపతికి చెందిన తెలుగు భాష మూమెంట్ అధ్యక్షురాలు జి.శ్రీదేవి అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళలపై దాడులు ఎలా అరికట్టాలి అంశంపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. సదస్సుకు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ పి.భువనేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు, కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆచంట

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో జల జీవన్ పథకంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని ఆచంట సబ్ డివిజన్ ఆర్‌డబ్ల్యుఎస్ డిఇఇ టి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామీణ మంచినీరు, పారిశుద్ధ్య కమిటీ నిర్మాణ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం ఎంపిడిఒ జగన్నాధరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అవసరానికి మించిన ఎరువులు, పురుగు మందుల వాడడం వల్ల మంచినీరు కలుషితమవుతుందన్నారు.

ఘనంగా మోషేన్‌రాజు పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి -పాలకోడేరు

శృంగవృక్షం గ్రామంలో గ్రామ సర్పంచి జంగం సూరిబాబు ఆధ్వర్యంలో శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామస్తులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు.

ఉండి ఆర్‌ఒబి నిర్మాణం పూర్తి చేయాలి

ఉండి : ఉండిలో మధ్యలో నిలిచిపోయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంపై కేంద్ర ప్రభుత్వ రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు తెలిపారని ఉండి రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మన నాగబాబు, సిహెచ్.బంగారురావు తెలిపారు.

గైనకాలజిస్ట్‌ను నియమించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ను వెంటనే నియమించాలని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. తేజ హన్సిక అనే పాప తల్లిదండ్రులు ఇద్దరు వికలాంగులు కావడంతో ఒక పాప చాలని ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయాలని సోమవారం ప్రభుత్వాసుపత్రికి వస్తే ఇక్కడ గైనకాలజిస్ట్ లేరని చెప్పడంతో వారు తనను సంప్రదించారని చెప్పారు. దీంతో తాను పద్మజ అనే బయట గైనకాలజిస్ట్‌ను రిక్వెస్ట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించినట్లు చెప్పారు. ఇలా ఎందరో తల్లులు కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ ఆపరేషన్ లేక ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు.

గుంటూరులో రాష్ట్రస్థాయి అగ్రిటెక్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - పెనుమంట్ర

గుంటూరు ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకూ రాష్ట్రస్థాయి అగ్రిటెక్ ఎగ్జిబిషన్, సదస్సు జరగనున్నట్లు మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ ఎడిఆర్ డాక్టర్ జి.జోగినాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వ్యవసాయం, అనుబంధ రంగ శాఖలకు చెందిన ప్రతినిధులు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శన, శాఖలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో పంట ఉత్పత్తి, సంరక్షణలో ఆధునిక విధానాలు, పర్యావరణ రహిత నూతన వ్యవసాయం, మేలు జాతి పశువులు, మత్స్య పరిశ్రమ, వ్యవసాయ, ఉద్యాన పంటల్లో నూతన వంగడాలు, పట్టు పరిశ్రమ, హరిత గృహాలు, సూక్ష్మ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆసక్తి గల రైతులు, వ్యవసాయ విద్యార్థులు, మహిళలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - వీరవాసరం

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాల నేపథ్యంలో భీమవరం నియోజవర్గ పరిధిలోని వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద సోమవారం క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్రీడా సంబరాల్లో 17 సంవత్సరాలు దాటిన వారు పాల్గొనవచ్చని క్రీడా ఉపాధ్యాయుడు మల్లేశ్వరరావు తెలిపారు. కబడ్డీ, క్రికెట్, షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తారన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపిక చేసిన జట్లు, జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్టు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి విజేతలకు మొదటి బహుమతి రూ.ఐదు లక్షలు, రెండో బహుమతి రూ.మూడు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. వీరవాసరంలో నిర్వహించిన ఎంపిక పోటీలకు 30 మంది క్రీడాకారులు హాజరైనట్టు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిలో జగన్ విఫలం : టిడిపి

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో జగన్ విఫలమయ్యారని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని జగన్ ఎన్నికల్లో ప్రజలను ప్రధేయపడ్డారని, అధికారంలోకి వచ్చాక మూడున్నర ఏళ్లకే రాష్ట్రానికి ఇదేం ఖర్మరా బాబు అని ప్రజలు అంటున్నారని ఆయన చెప్పారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో టిడిపి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆదాయ వనరుగా ఉన్న ఆక్వా రైతులు జగన్ విధానాలతో కుదేలయ్యారన్నారు.

పాస్‌పోర్టు పోయినది

GUTHULA TRIMURTHULU అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 09-12-2013న **L5191154** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్సు కాపీలు తీయించుకునేందుకు లక్ష్మణేశ్వరం గ్రామం నుండి నరసాపురం పట్టణం వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

GUTHULA TRIMURTHULU
S/o. G.Simhachalam, D.No. 5-17
Devuni Thota, Lakshmaneswaram Post,
Narasapuram Mandal, W.G.Dist., A.P.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
భీమవరం బ్రాంచ్, జువ్వలపాలెం రోడ్డు, భీమవరం - 534202.
ఫోన్ : 08816-222540, ఇ-మెయిల్ : iob1091@iob.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 8(6)/ రూలు 9(1) నిబంధనల ప్రకారం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, సెక్షన్ 13(2) ప్రకారం స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించినవిధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది, ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన" దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు ఇ-వేలం" ద్వారా ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. వెబ్ పోర్టల్ https://iob.auctiontiger.net లో అందించబడిన ఇ-వేలం ప్లాట్ ఫామ్ ద్వారా దిగువ సంతకం చేసిన వారి ద్వారా విక్రయం జరుగుతుంది.

1. ఋణగ్రహీత/ తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా : 1) శ్రీమతి కలిదిండి జానకమ్మ, భర్త : వెంకట సత్యనారాయణ రాజు, డి.నెం.19-30, మొగల్తూరు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ...... **ఋణగ్రహీత/ తనఖాదారు**
2) శ్రీ కలిదిండి అప్పల రామకృష్ణం రాజు, తండ్రి : వెంకట సత్యనారాయణ రాజు, డి.నెం.19-30, మొగల్తూరు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా ...... **ఋణగ్రహీత**
ఎన్‌పిఏ తేది : 30.11.2020 డిమాండ్ నోటీసు తేది : 20.04.2021
డిమాండ్ నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.20.04.2021 నాటికి రూ.1,31,00,227/- (అక్షరాలా ఒక కోటి ముప్పై ఒక్క లక్షల రెండు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) భవిష్యత్తులో జమకూడు వడ్డీ మరియు ఖర్చులతో కలిపి కట్టవలెను.
స్వాధీనత నోటీసు తేది : 05.01.2022
స్వాధీనత నోటీసులో క్లెయిమ్ చేయబడిన బకాయి మొత్తం : తేది.05.01.2022 నాటికి రూ.1,36,83,602/- (అక్షరాలా ఒక కోటి ముప్పై ఆరు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే) భవిష్యత్తులో జమకూడు వడ్డీ మరియు ఖర్చులతో కలిపి కట్టవలెను.
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥నవి) : తెలియదు

తనఖావుంచిన ఆస్తుల వివరములు

(శ్రీమతి కలిదిండి జానకమ్మ పేరున గల ఆస్తి)
(నరసాపురం యస్ఆర్ఓలో తేది.13.04.1975 నాటి దస్తావేజు నెం.1301/1975 క్రింద) పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు పంచాయతి & మండలం, అసెస్‌మెంట్ నెం.2379, 2380 & 2381, ఆర్.యస్.నెం.757/14, డి.నెం.19-30, 19-32 నుండి 33 & 19-31లోగల శ్రీదేవి జానకి డిటియస్ సినిమా థియేటర్ మరియు ఒకే అంతస్థు గల ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ షాపింగ్ కాంప్లెక్స్ & 2 అంతస్థుల ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు : తూర్పు** : హైవే రోడ్డు, **పడమర** : కనకమ్మకి చెందిన భూమి, **ఉత్తరం** : కనకమ్మకి చెందిన భూమి & ఉమ్మడి దారి, **దక్షిణం** : కె. పద్మ యొక్క భూమి & యజమాని యొక్క భూమి.

ఇ-వేలం తేది మరియు సమయం	**తేది.30.12.2022న ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు ప్రతి 10 ని.ల పొడిగింపుతో విక్రయం పూర్తయ్యేవరకు**
రిజర్వు ధర	**రూ.3,09,17,000/- (అక్షరాల మూడు కోట్ల తొమ్మిది లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే) 1% ట్యాక్స్‌తో కలిపి**
ధరావత్తు సొమ్ము	**రూ.30,91,700/- (అక్షరాల ముప్పై లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) (రిజర్వు ధరలో 10%)**
ఇయమ్‌డి రెమిటెన్స్	EFT / NEFT / RTGS ద్వారా ఈ - ఆక్షన్ సర్పేసీ కరెంట్ అకౌంట్ నెం.10910200002222, ఐఎఫ్‌యస్‌సి కోడ్ IOBA0001091, favouring శ్రీమతి కలిదిండి జానయమ్మ & శ్రీ కలిదిండి అప్పల రామకృష్ణం రాజుల పేరున డిపాజిట్ చేయగలరు. బ్రాంచ్ చిరునామా : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జెపి రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.
బిడ్ పెంపుదల	**రూ.50,000/-**
ఆస్తి తనిఖీ	**తేది.01.12.2022న (ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు) నుండి ప్రారంభం**
ఇయమ్‌డి తో బిడ్ కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు తేది	**తేది.01.12.2022 ఉదయం 10 గం.ల నుండి ప్రారంభం**
ఇయమ్‌డితో బిడ్ కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు సమర్పించడానికి చివరి తేది	**తేది.29.12.2022**
ఎన్‌కంబ్రెన్స్ ఏమైనా ఉన్నచో	**లేదు**
*స్థానిక ప్రభుత్వ బకాయిలు (ఆస్తి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు మొ॥నవి)	**తెలియదు**

చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.
నియమ నిబంధనల కొరకు దయచేసి చూడండి : *https://iob.auctiontiger.net*
(ఇ-వేలం యొక్క సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్ పోర్టల్)
ప్రదేశం : భీమవరం, తేది : 28-11-2022 **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్**